క్లుప్తంగా

ముస్లిం మత గురువును పరామర్శించిన ఎమ్మెల్యే



పామర్రు: ముస్లిం మత పెద్ద, ప్రభుత్వం నియమించిన ఖాజీని ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ మరామర్శించారు. ప్రభుత్వ ఖాజీ ముహ్మద్ యూనస్ మనుమడు ఈ మధ్య అనారోగ్యంతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే స్థానిక మసీదు వద్దకు వెళ్లి ఖాజీని పరామర్శించారు. వైఎస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ ఎండీ నయముద్దీన్, కో–ఆప్షన్ సభ్యులు ఎండీ హస్మతుల్లా, ముస్లిం జేఏసీ కన్వీనర్ ఎండీ జమీల్, విజయవాడ కృష్ణామిల్క్ యూనియన్ జిల్లా ట్రస్టు బోర్డు జిల్లా సభ్యుడు కృష్ణారెడ్డి, మసీదు కమిటీ అధ్యక్షుడు ఎండీ ఆమీల్, మార్కెట్‌యార్డు డైరెక్టర్ కె.పెదవెంకటరెడ్డి పాల్గొన్నారు.

డ్వాక్రా సంఘాల స్టాల్స్ పరిశీలన



పామర్రు: గ్రామంలో వైఎస్సార్ ఆసరా నాలుగోవిడత పంపిణీ కార్యక్రమం శనివారం స్థానిక వ్యవసాయ మార్కెట్‌యార్డులో నిర్వహించారు. ఈ సందర్భంగా డ్వాక్రాసంఘాలు పలు రకాల స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. వీటిలో డ్వాక్రా సంఘాలు తయారు చేసే పచ్చళ్ళ, పిండి వంటలు తదితరాలను ప్రదర్శించారు. ఈ స్టాల్స్‌ను పామర్రు ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్ సందర్శించి అక్కడ ప్రదర్శించిన వాటిని పరిశీలించి ఆయా గ్రూపు సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు డి.కృపావతి, ఎంపీటీసీ సభ్యురాలు రత్నకుమారి, ఐకేపీ సీసీలు ఏసీ సుందరరావు, ఏపీఎం తిరపతయ్య పాల్గొన్నారు.

చురుగ్గా సభ్యత్వ నమోదు



ముదినేపల్లి రూరల్: స్థానిక కేడీసీసీ బ్యాంకు బ్రాంచి పరిధిలో సొసైటీల్లో సభ్యులైన రైతుల వివరాలకు సంబంధించి కంప్యూటరీకరణ చురుగ్గా సాగుతోంది. ఇందులో భాగంగా ముదినేపల్లి బ్రాంచి కార్యాలయంలో మండలంలోని పలు సొసైటీల కార్యదర్శులతో మేనేజర్ కుమార్ శనివారం సమావేశాన్ని నిర్వహించి కంప్యూటరీకరణ గురించి సూచనలు చేశారు. తొలుత కార్యదర్శులతో సభ్యులైన రైతుల వివరాలు కంప్యూటరీకరించే విధానాన్ని ప్రయోగాత్మకంగా వివరించారు. సూపర్‌వైజర్ మోరు నాగభూషణం కార్యదర్శులకు తగిన సూచనలు చేశారు.

పేదల సొంతింటి కల సాకారం



పెదపారుపూడి: పేదలకు సొంతింటి కలను సాకారం చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎంపీపీ గోగం సురేష్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో తమ్మలంపాడు గ్రామానికి చెందిన పేదలకు ఎంపీపీ 27 మందికి శనివారం జగనన్న ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ తమ్మలంపాటు గ్రామంలో 25 మంది లబ్ధిదారులకు, దూళ్లవానిగూడెంలో రెండు ఇళ్ల పట్టాలు ఇవ్వటం చాలా సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గోళ్ల సోమేశ్వరరావు పాల్గొన్నారు.

రంగారావుకు నివాళి

ముదినేపల్లి రూరల్: మండలంలోని అల్లూరుకు చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు గులిపల్లి రంగారావు (70) శనివారం అనారోగ్యంతో మరణించారు. స్థానిక శివాలయం చైర్మన్ సుధారాణికి ఆయన సమీప బంధువు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు దూలం వీరశ్యాం ఫణికుమార్ తదితరులు రంగారావు మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. సర్పంచ్ శీలం రామకృష్ణ, ఎంపీటీసీ రెడ్డి సతీష్‌బాబు, పార్టీ నాయకులు నీలిపల్లి పైడిరాజు, వెంకట అప్పారావు, పెరుమాళ్ల రత్న కామేశ్వరరావు, పంతగాని రాజు, బోయిన శ్రీనివాసరావు ఫణికుమార్‌తో పాటు పరామర్శించిన వారిలో ఉన్నారు.

రూ.20.50 కోట్లతో రోడ్ల నిర్మాణం

గుడివాడ నియోజకవర్గంలోని గుడివాడ, గుడ్లవల్లేరు, నందివాడ మండలాల్లో ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) చొరవతో రూ.20.50 కోట్లతో 150 సీసీరోడ్లు, 6 బీటీరోడ్ల నిర్మాణాలను పూర్తి చేశారు. దాదాపు 18 కిలోమీటర్ల మేర సీసీ రోడ్ల నిర్మాణం, 18 కిలోమీటర్ల మేర బీటీ రోడ్ల నిర్మాణాలు పూర్తయ్యాయి. మరో రూ.3 కోట్లు మంజూరు కాగా వీటితో 16 రోడ్ల నిర్మాణ పనులు చేపట్టేందుకు పంచాయతీరాజ్ అధికారులు టెండర్ల పిలిచే పనుల్లో నిమగ్నమయ్యారు.

- ఎమ్మెల్యే కొడాలి నాని చొరవతో జోరుగా పనులు
- హర్షం వ్యక్తం చేస్తున్న ఆయా గ్రామాల ప్రజలు



పూర్తయిన లింగవరం-పోలుకొండ రోడ్డు



గుడివాడ మండలం బిళ్లపాడు సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న ప్రజాప్రతినిధులు (ఫైల్)

ఇది కదా.. అభివృద్ధి

గుడివాడరూరల్: సమర్థవంతమైన నాయకుడు ఉంటే నియోజకవర్గంలోని గ్రామాలను ఎలా అభివృద్ధి చేయవచ్చో ఈ నాలుగున్నరేళ్లలో చూసి చూపించారు ఎమ్మెల్యే కొడాలి నాని. ప్రచారం కోసం రాజకీయాలు కాకుండా ప్రజా సమస్యలను చిత్తశుద్ధితో పరిష్కరించేందుకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పని చేస్తోంది.

పట్టించుకోని గత ప్రభుత్వాలు

గుడివాడ నియోజకవర్గంలోని మూడు మండలాలైన గుడివాడ, గుడ్లవల్లేరు, నందివాడల్లోని గ్రామాల్లో దశాబ్దాలుగా రోడ్ల నిర్మాణాలు చేపట్టక ప్రజలు ఇబ్బందులు పడేవారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ప్రజా సమస్యలను గాలికి వదిలేశారు. చిన్నపాటి వర్షాలు వచ్చినా రహదారులు నీటి మునిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారు. వర్షాలు తగ్గిన తర్వాత కూడా రహదారులు నీటి నుంచి బయట పడాలంటే కనీసం మూడు నుంచి నాలుగు రోజుల సమయం పట్టేది. ముఖ్యంగా నందివాడ మండలంలో ఆక్వా సాగు ఎక్కువగా ఉండటంతో నిత్యం భారీ వాహనాలు రాకపోకలు సాగించే క్రమంలో రహదారుల్లో వాహనచోదకులు తీవ్ర ఆటంకం ఏర్పడేది. గుడివాడ, గుడ్లవల్లేరు మండలాల్లో కూడా రహదారుల సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే వారు. ఈ క్రమంలో మూడు మండలాల్లోని వైఎస్సార్ సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు రహదారుల గురించి ఎమ్మెల్యే కొడాలి నాని దృష్టికి తీసుకెళ్లడంతో రహదారుల నిర్మాణాలకు నిధులు మంజూరు చేసేందుకు చొరవ చూపారు. నిధులు మంజూరు అయిన వెంటనే పంచాయతీరాజ్ అధికారులతో రహదారుల నిర్మాణాల గురించి ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించి నాణ్యతా ప్రమాణాలతో రహదారులు నిర్మించేలా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే ఆదేశించారు. దీంతో అధికారులు ఎప్పటికప్పుడు పనులను పరిశీలించి నాణ్యతా ప్రమాణాలతో రహదారుల నిర్మాణానికి చర్యలు తీసుకున్నారు. రహదారుల సమస్యను పరిష్కరించిన గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నానికి ఆయా గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.





నందివాడ మండలం ఎల్ఎన్‌పురంలో నిర్మించిన సీసీ రోడ్లు

శరవేగంగా పనులు

గుడివాడ మండలంలో రూ.1.50 కోట్లతో 24 సీసీ రోడ్లు, రూ.3 కోట్లతో గుడ్లవల్లేరు మండలంలో 36 సీసీరోడ్లు, రూ.5 కోట్లతో నందివాడ మండలంలో 90 సీసీ రోడ్లు వెరసి రూ.9.50 కోట్లతో 18 కిలోమీటర్ల మేర 148 సీసీ రోడ్ల నిర్మాణాలను ఆయా గ్రామాల్లో పంచాయతీరాజ్ అధికారుల పర్యవేక్షణలో పూర్తి చేశారు. వలివర్తిపాడు పంచాయతీ పరిధిలోని గణేష్‌నగర్‌లో, బిళ్లపాడు పంచాయతీ పరిధిలో సీసీ రోడ్ల నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. గుడివాడ మండలం పామర్రు-నూజెళ్ల-చిరిచింతల బీటీ రోడ్డు 5.6 కిలోమీటర్లు రూ.3 కోట్లతో, దొండపాడు-సైదేపూడి బీటీ రోడ్డు రెండు కిలో మీటర్లు రూ.2 కోట్లతో, గుడ్లవల్లేరు మండలం చిత్రం-చంద్రాల బీటీ రోడ్డు 6 కిలోమీటర్లు రూ.3.5 కోట్లతో, కొతవరం-వెణుతురుమిల్లి బీటీ రోడ్డు 1.5 కిలోమీటర్లు రూ.50 లక్షలతో, పాత రామాపురం బీటీ రోడ్డు రెండు కిలోమీటర్లు రూ.2 కోట్లు వెరసి రూ.11 కోట్లతో 17 కిలో మీటర్ల బీటీ రోడ్ల నిర్మాణాలు పంచాయతీరాజ్ అధికారుల పర్యవేక్షణలో పూర్తయ్యాయి. మరో రూ.3కోట్లు మంజూరు కాగా ఈ నిధులతో 16 రోడ్ల నిర్మాణాలకు పంచాయతీరాజ్ అధికారులు టెండర్లు పిలిచే పనుల్లో నిమగ్నమయ్యారు.

ఎమ్మెల్యే నానికి రుణపడి ఉంటాం



మా గ్రామంలో దశాబ్ద కాలంగా రహదారులు శిథిలావస్థకు చేరి తీవ్ర ఇబ్బందులు పడేవాళ్లం. వర్షాకాలం అయితే నరకయాతన అనుభవించేవాళ్లం. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) చొరవతో మా గ్రామంలో దాదాపు ఆరు రోడ్లను సీసీ రోడ్లుగా మార్చారు. దీంతో రహదారుల సమస్యకు పరిష్కారం లభించింది. రహదారుల సమస్య పరిష్కరించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నానికి రుణపడి ఉంటాం.

–ఎస్. సత్యనారాయణ, లక్ష్మీనరసింహపురం

అభివృద్ధికి చిరునామా ఆంధ్రప్రదేశ్

ఎమ్మెల్యే డీఎన్నార్

కైకలూరు/కలిదిండి: అభివృద్ధికి చిరునామాగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిలుస్తోందని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) పేర్కొన్నారు. గుర్వాయిపాలెంలో రూ.90 లక్షలతో నిర్మించిన సచివాలయం, రైతు భరోసా, వైఎస్సార్ వైద్య ఆరోగ్య కేంద్రాలను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డీఎన్నార్ మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పల్లెల ముంగిటకు పాలన తీసుకొచ్చారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, సర్పంచ్ బత్తిన ఉమామహేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ కొల్లాటి సత్యనారాయణ, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు తిరుమాని రమేష్, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి శ్రీదేవి, వైస్ ఎంపీపీలు కనక దుర్గారాణి, నాగలక్ష్మి, జిల్లా వక్ఫ్ బోర్డు సభ్యులు షేక్ చాన్ బాషా, పీఏసీఎస్ అధ్యక్షులు సాగి చిన్నబ్బాయి రాజు పాల్గొన్నారు.



గుర్వాయిపాలెంలో సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్, నాయకులు

22 మందికి పట్టాల పంపిణీ

గోపాలపురంలో 22 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే డీఎన్నార్ ఇంటి స్థలాల పట్టాలను పంపిణీ చేశారు. త్వరగా ఇంటి నిర్మాణాలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ అనపర్తి వడ్డీకాసులు, తహసీల్దారు వంశీ, నాయకులు పాము రవికుమార్, మసీముక్కు వెంకటేశ్వరరావు, మోకా రామకృష్ణ, తిరుమాని గణపతి పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ ఆర్థికంగా ఎదగాలి

ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్

పెదముత్తేవి(మొవ్వ): అన్ని వర్గాల ప్రజలు సామాజికంగా, ఆర్థికంగా ఎదగాలనేది వైఎస్సార్ సీపీ ప్రభుత్వ ఉద్దేశమని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ పేర్కొన్నారు. శనివారం మొవ్వ మండలం పెదముత్తేవి గ్రామంలో రూ.43.60 లక్షల వ్యయంతో నిర్మించిన సచివాలయ భవనం, రూ.23.94తో రైతుభరోసా కేంద్రం, రూ.20.80 లక్షల వ్యయంతో నిర్మించిన వెల్‌నెస్ సెంటర్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వానికి నేటి వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి మధ్య గల తేడాను ప్రజలు గమనించాలన్నారు. సంక్షేమ పథకాలు అమలు కావాలంటే వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై రెండు బటన్లు నొక్కి వైఎస్సార్ సీపీని ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు రాజులపాటి పార్వతి, ఎంపీపీ కొండేటి ఇందిర, ఎంపీటీసీ సభ్యురాలు జ్యోతి, సర్పంచ్‌లు ఉప్పలపాటి నాగ లక్ష్మి ప్రసన్న, కొసరాజు జయలక్ష్మి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు రాజులపాటి రాఘవరావు, సచివాలయాల కన్వీనర్ సమ్మెట ఆంజనేయులు, నాయకులు కాకర్ల శివకుమార్, మండ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్

'ఆసరా'తో మహిళలకు ఆర్థిక భరోసా

ఎమ్మెల్యే డీఎన్నార్, ఎమ్మెల్సీ జయమంగళ

కైకలూరు/కలిదిండి: డ్వాక్రా సంఘాల మహిళలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాలుగో విడత ఆసరా అందించారని వారి ఆర్థికాభ్యున్నతికి కృషి చేశారని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్), ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ అన్నారు. కలిదిండి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండలంలోని డ్వాక్రా సంఘాలకు రూ.13,94,48,000ను ఆసరా కింద మాఫీ చేసిన నమూనా చెక్కును వైఎస్సార్ సీపీ ఏలూరు పార్లమెంట్ ఇన్‌చార్జి కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్‌తో కలసి శనివారం అందించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం సభలో ఎమ్మెల్యే డీఎన్నార్ మాట్లాడుతూ కలిదిండి మండల శివారు గ్రామాలకు గుడ్లవల్లేరు లాకుల నుంచి నీటిని తీసుకొచ్చిన ఘనత వైఎస్సార్ సీపీకే దక్కిందన్నారు. ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ మాట్లాడుతూ సీఎం జగన్ చెప్పారంటే చేస్తారనే నమ్మకం ప్రజల్లో ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి గెలిపించాలన్నారు. ఏలూరు జిల్లా వైఎస్సార్ సీపీ పార్లమెంటు ఇన్‌చార్జి కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ మహిళలందరూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాలన్నారు. ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యురాలు సత్యవతి, సర్పంచ్ మారుతీ ప్రసన్న, కలిదిండి, కైకలూరు ఏఎంసీ చైర్మన్లు సత్యనారాయణ, చేబోయిన వీర్రాజు, రాష్ట్ర క్షత్రియ, హౌసింగ్ కార్పొరేషన్ల డైరెక్టర్లు నంబూరి శ్రీదేవి, ఘంటా సంధ్య, ఎంపీటీసీ సభ్యులు నీలి సుమన్, షఫాయితుల్లా, పీఏసీఎస్ అధ్యక్షుడు వడుపు రామారావు, వైస్ ఎంపీపీ కూసంపూడి కనక దుర్గారాణి, కట్టా నాగలక్ష్మి, చొప్పర్ల సునీత తదితరులు పాల్గొన్నారు.



సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్, ఏలూరు పార్లమెంటు ఇన్‌చార్జి సునీల్‌కుమార్ తదితరులు

జగనన్నకు మరోసారి పట్టం కట్టండి

పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్

పామర్రు: రానున్న ఎన్నికల్లో జగనన్నకు మరోసారి అండగా నిలిచి పట్టం కట్టాలని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ పిలుపునిచ్చారు. స్థానిక వ్యవసాయ మార్కెట్‌యార్డులో వైఎస్సార్ ఆసరా నాల్గో విడతలో భాగంగా మండలంలోని డ్వాక్రా గ్రూపు మహిళలకు రూ.9.49 కోట్ల నమూనా చెక్కును శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో రుణమాఫీ చేస్తానని మహిళలను మోసం చేసిన చంద్రబాబునాయుడును వచ్చే ఎన్నికల్లో తుక్కుగా ఓడించాలన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రతి డ్వాక్రా అక్కచెల్లెమ్మలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాలుగు విడతలుగా రుణమాఫీ చేశారన్నారు. ఈ విధంగా ఎంతో మంది మహిళలకు ఆర్థికంగా తోడ్పాటు అందించారన్నారు. రానున్న ఎన్నికల్లో మహిళలు అందరూ జగనన్నకు పూర్తి స్థాయిలో అండగా నిలవాలన్నారు.

ప్రతి మహిళ ఆర్థిక పురోభివృద్ధే లక్ష్యం

ప్రతి మహిళ ఆర్థిక పురోభివృద్ధి సాధించాలనే లక్ష్యంతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే అనిల్‌కుమార్ తెలిపారు. మహిళలు అభివృద్ధి చెందితే ఆ కుటుంబం బాగుంటుందని నమ్మిన జగన్‌మోహన్‌రెడ్డి మహిళాభ్యున్నతికి పలు బాటలు వేశారని పేర్కొన్నారు. ఈనెల 16వ తేదీన వైఎస్సార్ చేయూత పథకం ద్వారా మహిళలకు రుణ మాఫీ నాల్గో విడత అందించనున్నారన్నారు. అనంతరం సీఎం జగన్ చిత్ర పటానికి పలువురు మహిళలు క్షీరాభిషేకం చేశారు. ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్, జెడ్పీటీసీ సభ్యురాలు స్వరూపరాణి, వైస్ ఎంపీపీలు ఆరేపల్లి శ్రీనివాసరావు, ఆరుమళ్ల రమాదేవి, ఎంపీటీసీ సభ్యులు శ్రీనివాసరావు, రత్నకుమారి, మహేష్, వెంకటేశ్వరమ్మ, పావని, సర్పంచ్‌లు విజయభారతి, రత్నకుమారి, పామర్రు ఉప సర్పంచ్ బాలవెంకటేశ్వరరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు పెదవెంకటరెడ్డి, సాంబిరెడ్డి, మండల సమాఖ్య కార్యదర్శి రాజశ్రీ ప్రసంగించిన వారిలో ఉన్నారు. కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు ఎండీ హస్మతుల్లా, ఆర్బీకే మండల అధ్యక్షుడు సురేష్‌రెడ్డి, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కృపావతి పాల్గొన్నారు.



మహిళలకు ఆసరా నమూనా చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్

మహిళ సంక్షేమానికి సీఎం జగన్ ప్రాధాన్యం

పెదపారుపూడి: సంక్షేమ పథకాల కేటాయింపులో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళలకు ప్రాధాన్యం ఇస్తూ వారి ఆర్థిక వికాసానికి తోడ్పతున్నారని ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. పెదపారుపూడి హైస్కూల్లో నాలుగో విడత మండల స్థాయి వైఎస్సార్ ఆసరా సంబరాలు శనివారం నిర్వహించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి మహిళలతో కలిసి ఎమ్మెల్యే క్షీరాభిషేకం చేశారు. అనంతరం అనంతరం మండలంలోని 597 గ్రూపు డ్వాక్రా సంఘాలకు చెందిన లబ్ధిదారులకు రూ.6.90 కోట్ల నమూనా చెక్‌ను ఎమ్మెల్యే అందజేశారు. వైఎస్సార్ సీపీ జిల్లా యువజన అధ్యక్షుడు మెరుగుమాల కాళీ, ఎంపీపీ సురేష్, పామర్రు మార్కెట్ యార్డు చైర్మన్28 తుమ్మల ఉషారాణి, వైఎస్ ఎంపీపీ రజిని, ఎంపీడీఓ సీతామహాలక్ష్మి, ఏపీఎం వసంతరావు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గోళ్ల సోమేశ్వరరావు, సచివాలయాల కన్వీనర్ జాజుల చిన్నారి పాల్గొన్నారు.



పెదపారుపూడిలో సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్, ఎంపీపీ సురేష్

అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే లక్ష్యం

కనుమూరు(పామర్రు): అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే లక్ష్యంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం కృషి చేస్తోందని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. మండలంలోని కనుమూరు గ్రామంలో శనివారం రాత్రి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల బ్రోచర్లను పంపిణీ చేశారు. ప్రతి ఇంటిలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారం కోసం చర్యలు తీసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నవరత్న పథకాలతో అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ఎంపీపీ అశోక్‌కుమార్, వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, ఆరుమళ్ల రమాదేవి, ఎంపీటీసీ సభ్యులు పావని, తాడిశెట్టి శ్రీనివాసరావు, నాగమల్లేశ్వరరావు, పీ రత్నకుమారి, కో ఆప్షన్ సభ్యులు ఎండీ హస్మతుల్లా, విజయవాడ కృష్ణామిల్క్ యూనియన్ జిల్లా ట్రస్టుబోర్డు సభ్యులు బొమ్మారెడ్డి కృష్ణారెడ్డి, నాయకులు యార్లగడ్డ రవీంద్ర, కొడాలిసురేష్, ఎం.అంబేద్కర్, కె.నాగరాజు, ఆంజనేయులు, కాకర్ల వెంకటేశ్వరరావు, రాజు, అప్పిరెడ్డి, చిన్నం శ్రీను పాల్గొన్నారు.

బీజేపీని ప్రజలకు చేరువచేయడమే లక్ష్యం

కాజ(మొవ్వ): ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బీజేపీని ప్రజలకు మరింత చేరువ చేయడమే ప్రధాన లక్ష్యంగా ముందుగా సాగుతున్నామని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి పేర్కొన్నారు. పల్లెకి పోదాం కార్యక్రమంలో భాగంగా మొవ్వ మండలం కాజ , కోసూరు గ్రామాల్లో శనివారం ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. తొలుత కోసూరు గ్రామంలోని శ్రీ దుర్గా నాగేశ్వర స్వామి దేవస్థానంలో, కాజ గ్రామంలోని పడమటి వీధి రామాలయంతో పాటు పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కాజ గ్రామంలో ఏర్పాటు బూత్ కమిటీ సమావేశంలో కార్యకర్తలకు, నాయకులకు దిశానిర్దేశం చేశారు. బీజేపీ నాయకులు గుత్తికొండ రాజాబాబు, మట్టా ప్రసాద్, ఎస్‌కే బాజీ, చాట్రగడ్డ రాజశేఖర్, పొట్లూరి వెంకటకృష్ణ, కొల్లూరి రమేష్‌బాబు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పురందేశ్వరి

నిమ్మకూరును సందర్శించిన పురందేశ్వరి

నిమ్మకూరు(పామర్రు): ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి ఆమె తండ్రి నందమూరి తారక రామారావు స్వగ్రామమైన మండలంలోని నిమ్మకూరు గ్రామాన్ని శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామ ఆడపడుచులు, బంధు మిత్రులు రాజకీయాలకతీతంగా పురందీశ్వరిని ముద్దు పేరుతో చిన్నమ్మ అని పిలుస్తూ స్వాగతం పలికారు. తొలుత తన తల్లిదండ్రులైన ఎన్టీఆర్, బసవతారకం విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.

30 మద్యం బాటిళ్ల పట్టివేత

తోట్లవల్లూరు: అక్రమంగా మద్యం బాటిళ్ల కలిగి ఉన్న వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్న ఘటన మండలంలోని పెనమకూరులో జరిగింది. గ్రామానికి చెందిన బోబత్తిన రాజేష్ అనే వ్యక్తి వద్ద నుంచి శనివారం 30 క్వార్టర్ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని అదుపులోకి తీసుకోవడంతోపాటు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పి.విశ్వనాథ్ తెలిపారు.

ఎస్టీయూ నూతన కార్యవర్గ ఎంపిక



నూతన కార్యవర్గ సభ్యులతో ఎస్టీయూ నాయకులు

గుడివాడ టౌన్: రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) గుడివాడ శాఖ నూతన కార్యవర్గ ఎంపిక శనివారం జరిగింది. గౌరవాధ్యక్షుడిగా పీవీ. సత్యనారాయణ, అధ్యక్షుడిగా కేజే డానియేల్, ప్రధాన కార్యదర్శిగా షేక్ ఇబ్రహీం, ఆర్థిక కార్యదర్శిగా వై. వేణుగోపాల్, ఇతర కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఎన్నికల అధికారిగా కేవీ. సత్యనారాయణ, బీజే. సుందరరావు వ్యవహరించారు. నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డి. చంద్రశేఖర్, జిల్లా నాయకులు పీవీఎన్డీ ప్రసాద్ ఐ. అరవింద్, పరసా శ్రీను, పూజేశ్వరరావు అభినందించారు.

కోడిపందేలపై పోలీసుల దాడి

పమిడిముక్కల: మండలంలోని మర్రివాడ గ్రామంలో జరుగుతున్న కోడిపందేల శిబిరంపై ఎస్ఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సిబ్బంది శనివారం దాడి చేశారు. 10 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.6020, ఒక కోడి, రెండు కోడికత్తులు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి కోర్టుకు పంపనున్నట్లు ఎస్ఐ తెలిపారు. స్టేషన్ పరిధిలో అక్రమ మద్యం విక్రయించినా, పేకాట, కోడిపందేలు, జూదాలు, చిత్తులాటలు ఆడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

కైకలూరు: సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని రూరల్ ఎస్సై తలారి రామకృష్ణ పేర్కొన్నారు. భుజబలపట్నం గ్రామంలో ప్రజలకు సైబర్ నేరాల నివారణపై శనివారం అవగాహన కల్పించారు. ఎస్సై మాట్లాడుతూ భుజబలపట్నం ప్రజల సెల్‌ఫోన్లకు సైబర్ కాల్స్ ఎక్కువగా వస్తున్నాయనే ఫిర్యాదు అందిందన్నారు. గుర్తు తెలియని సెల్ నుంచి కాల్ వచ్చి ఏటీఎం పిన్, ఓటీపీ చెప్పమని అడిగితే ఎట్టి పరిస్థితులలోనూ తెలపవద్దన్నారు.

ఘనంగా మాఘమాస నవరాత్రులు

కైకలూరు: స్థానిక శ్యామలాంబ దేవాలయంలో మాఘమాస నవరాత్రులు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. అమ్మవారు మొదటిరోజు లఘు శ్యామలాదేవీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. సమ్మెట సాంబశివరావు దంపతులు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. వాగ్వాదిని శ్యామలగా అమ్మవారు ఆదివారం దర్శనమిస్తారని ఆలయ ఈఓ వీఎస్‌కే.శేఖర్ తెలిపారు. ఆలయ చైర్మన్ గుర్రం రాంబాబు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

వివాహిత మృతి కేసులో నలుగురి అరెస్ట్

ముదినేపల్లి రూరల్: వివాహిత మృతి కేసులో నలుగురు నిందితులను శనివారం అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ వెంకట్‌కుమార్ తెలిపారు. ఊటుకూరు శివారు నారాయణపురానికి చెందిన కోన దుర్గాభవాని (22) ఈ నెల 2న అనుమానాస్పద స్థితిలో మరణించింది. దీనిపై వరకట్న వేధింపుల అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. ఈ కేసులో నిందితులు దుర్గాభవాని భర్త మాధవనాగరాజు, అత్త నాంచారమ్మ, మామ వీరాంజనేయులు, బావ సుబ్రహ్మణ్యంను ఏలూరు డీఎస్పీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో అరెస్ట్ చేసి కైకలూరు కోర్టులో హాజరుపర్చగా రిమాండ్ విధించినట్లు ఎస్ఐ తెలిపారు.